రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌లో

జిల్లా విద్యార్థుల ప్రతభ

విద్యార్థులతో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ రావు

రంగారెడ్డి, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్‌లో మంగళవారం రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన జరిగింది. ఇందులో రంగారెడ్డి జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. బండ రావిర్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లార్డ్స్ హైస్కూల్, మహా భాషం స్కూల్, శ్రీరామ్ యూనివర్సల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని 'ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం' అనే అంశంపై ప్రదర్శన ఇచ్చారు. పర్యావరణ హితం కోసం వ్యర్థ పదార్థాల వినియోగం, సామాజిక స్థితి గతుల మార్పు, మురుగు నీరు నిర్వహణ అనే అంశాలపై విద్యార్థులు చక్కటి విశ్లేషణ అందించారు. ఇందులో శ్రీరామ్ యూనివర్సల్ స్కూల్‌కు చెందిన చీకటిమర్ల ఇనేశ్ అనే విద్యార్థి ఇచ్చిన ప్రదర్శన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. 'విండ్ విజార్డ్స్' టీం నిర్వహించిన ఈ ప్రదర్శనకు భాగ్యలక్ష్మి అనే టీచర్ గైడ్‌గా వ్యవహరించారు. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను రంగారెడ్డి జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్‌రావు అభినందించారు.

వసతులు లేకుంటే అనుమతులు రద్దు

ఆమనగల్లు, డిసెంబర్ 5 : పెట్రోల్ బంక్‌లలో కనీస వసతులు కల్పించకపోతే అనుమతులు రద్దు చేస్తామని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పెట్రోల్ బంక్‌లను మంగళవారం తనిఖీ చేశారు. కొన్ని పెట్రోల్ బంక్‌లలో ఆయా యాజమాన్యాలు నిర్వహిస్తున్న తీరులో జవాబుదారీతనం లోపించిందని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆయా బంకుల్లో రికార్డులు పరిశీలించారు.

కలెక్టర్‌కు వినతి

తుర్కయంజాల్, డిసెంబర్ 5: మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ 14వ వార్డులో 0-14 గుంటల మున్సిపాలిటీకి చెందిన గ్రామకంఠం భూమి కబ్జాకు గురికాకుండా సంరక్షించాలని మంగళవారం మున్సిపాలిటీ కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇంజాపూర్ రెవెన్యూ పరిధిలోని గ్రామకంఠం భూమి 0-14 గుంటల భూమిని పలువురు స్థానిక నాయకులు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో అధికారులు ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారన్నారు. నేడు కాంగ్రెస్ నాయకులు ఆ బోర్డును తొలగించి కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గౌతమ్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శంకర్‌పల్లి : కురుస్తున్న ముసురు

కడ్తాల్ మండల కేంద్రంలో వానలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

ఒక వైపు ముసురు.. మరో వైపు చలి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 : తుఫాను ప్రభావంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సోమవారం అర్ధరాత్రి నుంచి మోస్తరు వర్షం పడింది. వర్షం కారణంగా ప్రజలు ఇండ్లలో నుంచి బయటకు రాలేకపోయారు. ఓవైపు చలి....మరోవైపు ముసురుతో కూడిన వర్షంతో చలి తీవ్రత పెరిగింది. అధికంగా పెరిగింది. దీంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్, ఆదిబట్ల, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీల్లో మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేని ముసురుతో కూడిన వర్షంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరో రెండురోజులు వర్షాలున్నాయని తెలిపిన వాతావరణశాఖ ఆదేశాల మేరకు ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు.

ఇబ్రహీంపట్నంలో ఉదయం కురుస్తున్న వర్షం

గ్రామాల్లో ఎడతెరిపిలేని వర్షం..

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని ముసురు కురుస్తోంది. నిన్న మొన్నటి వరకు ఎన్నికల హడావిడిలో ఉన్న ప్రజలు ఆ వెనువెంటనే వర్షం కురిసి కూలి పనులు, ఉద్యోగాలకు అంతరాయం కలుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తీవ్రమైన చలి, ఎడతెరిపిలేని ముసురుతో ప్రజలు ఇండ్లల్లో నుంచి బయటకు రావటానికి జంకుతున్నారు.

శంకర్‌పల్లి : మున్సిపాలిటీ, మండలంలో ఉదయం నుంచి ఎడతేరిపి లేకుండా ముసురు కురుస్తుంది. విద్యార్థులకు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.

యాచారం : మేడిపల్లిలో వర్షానికి నేలకొరిగిన వరి పంట

వర్షంతో రైతన్న బిగులు

యాచారం : మిచౌన్ తుఫాన్ ప్రభావంతో మండలంలో వర్షం కురుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికి కొంతమంది రైతులు తమ వరి పంటలను కోత కోయక పోవడం, ఇంకొంత మందికి చెందిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండటం, మరికొంత మంది రైతుల వడ్లు కల్లాలలోనే ఆరబెట్టారు. దీంతో రెండు రోజులుగా కురుస్తున్న మోస్తరు వర్షంతో రైతులు అందోళన చెందుతున్నారు. మేడిపల్లి, తక్కళ్లపల్లి, నానక్‌నగర్, తమ్మలోనిగూడ, కొత్తపల్లి, నందివనపర్తి తదితర గ్రామా ల్లో రైతులు కల్లాలు లేకపోవడంతో రోడ్లపైనే వడ్లను ఆరబెట్టారు. ఒక్కసారిగా వర్షం రావడంతో వాటిని పడాలతో కప్పి ఉంచారు. ఇప్పటికే కొంత మంది రైతులకు చెందిన వడ్లు వర్షానికి తడిసిపోయాయి. తక్కళ్లపల్లిలో బ్రిడ్జిపై ఆరబెట్టిన వడ్లు తడవడంతో రైతులు ఇండ్ల వద్దకు తరలించారు. పొలాలలో కోత కోయని వరి పంట నేలకొరిగింది. పశుగ్రాసం సైతం తడిసి ముద్దైంది.

మండలంలో ముసురు

కడ్తాల్ : తుఫాన్ ప్రభావంతో మంగళవారం తెల్లవారుజాము నుంచి మండల వ్యాప్తంగా ముసురు కురుస్తుంది. తేలికపాటి వానకుతోడు ఆకాశమంతా మేఘావృత్తమై చల్లటి గాలులు వీచాయి. చల్లటి గాలి వీస్తుండంతో ప్రజలు స్వెట్టర్లు, రెయిన్‌కోట్లు ధరించారు. వానతోపాటు, ఈదురు గాలులు వీస్తే వరి పంటకు నష్టం కలుగుతుందని రైతులు భయపడుతున్నారు.

ప్రజల ఆశీస్సులతో విజయం

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

షాబాద్, డిసెంబర్ 5: నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోనే మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం నవాబుపేట్ మండలంలోని చించల్‌పేట్ గ్రామంలోని ఆయన నివాసంలో షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ, సోలీపేట్ తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కృషి చేసిన ఐదు మండలాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పోనమోని రమేశ్‌యాదవ్, కొత్తపల్లి వెంకట్‌రెడ్డి, సునిగంటి పాపిరెడ్డి, నక్క అవిలాశ్‌గౌడ్, సింగప్పగూడెం నర్సింహులు, మ్యాగూడెం హన్మంతు, బుక్కరవి, గవ్వల సత్యయ్య, రాజు, దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేశ్, నర్సింహులు, చంద్రయ్య, గోపాల్, రాంచంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రహ్లాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : ఎమ్మెల్యే యాదయ్యకు పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : మండలంలోని సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే యాదయ్యను మంగళవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



షాబాద్: ఎమ్మెల్యే యాదయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కుమ్మరిగూడ బీఆర్ఎస్ నాయకులు

కార్యక్రమంలో శేరిగూడ సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గోపులారం సర్పంచ్ పొడువు శ్రీనివాస్, మహరాజ్‌పేట్ సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, సామయ్య, రాజేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ : ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపడానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో సుధాకర్‌యాదవ్, అంజిరెడ్డి, భాస్కరాచారి, రవీందర్‌రెడ్డి, యాదగిరిచారి, మహబూబ్, రాజు, తిరుపతిరెడ్డి, గునుగుర్తి ఆంధ్రూ, చదువు రాంచందర్, చెన్నయ్యయాదవ్, రవీందర్‌రెడ్డి, బిలాల్, ఎన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : ఎమ్మెల్యే యాదయ్యను చేవెళ్ల నాయకులతో పాటు పామెన గ్రామాల సర్పంచ్‌లు , ఎంపీటీసీలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్, పామెన సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, వార్డు మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి, మల్లేశ్, రవి, కాంత్ రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, మహేశ్, వినోద్ కుమార్, అంజి, మనోహర్ కుమార్, రాజేందర్‌రెడ్డి, సాయి, యాదయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962